సాక్షి తిరుపతి

ఆదివారం । 22 । జనవరి । 2023



తిరుపతి బులియన్

బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు రూ.58,630
22 క్యారెట్లు ఒక గ్రాము రూ.5,237

వెండి:

హోల్‌సేల్ ధర (కిలో) రూ.70,300
రిటైల్ వెండి గ్రాము రూ.72.30

	గరిష్టం	కనిష్టం
తిరుపతి	31	19
చిత్తూరు	31	18
తిరుమల	26	14
గూడూరు	31	20
నగరి	32	19



వైభవంగా శ్రీవారి కల్యాణం

రాపూరు: పెంచలకోనలో శనివారం దేవదేవేరుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం లక్ష్మీనరసింహ స్వామి, ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మీదేవికి విశేష పూజలు నిర్వహించారు.

ఏమిచ్చి రుణం తీర్చుకునేది



చిట్టమూరు మండలం, తమ్మిగారిపాళెం గ్రామానికి చెందిన చెందేటి శ్రీనివాసులుకు ఇల్లు తప్ప ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు. గత ఏడాది ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేసుకోగా.. లివర్ క్యాన్సర్ ఉన్నట్టు తేలింది. వైద్య చికిత్సలకు సుమారు రూ.3 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. ఏమిచేయాలో దిక్కుతోచని స్థితిలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కొండంత అండగా నిలిచింది. ఆపరేషన్ ఉచితంగా చేయించడంతోపాటు.. జగనన్న ఆసరా ద్వారా చిన్న దుకాణాన్ని నడిపేందుకు ప్రభుత్వం రుణం కూడా మంజూరు చేసింది. సీఎం వైఎస్ జగన్‌కు ఏమిచ్చి రుణం తీర్చుకునేదని ఆయన ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బిడ్డకు పునర్జన్మ



రేణిగుంట మండలం, ఎల్లమండ్యం పంచాయతీ, మర్రిగుంట గ్రామానికి చెందిన రమేష్, నిర్మల కుమారుడు కె.సుందర్ 9వ తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు రోజువారీ కూలీలు. 9నెలల కిందట రేణిగుంట సమీపంలో లారీ ఢీకొని రూపేష్ తలకు బలమైన గాయమైంది. వెంటనే తిరుపతి స్విమ్స్‌కు తరలించారు. డాక్టర్లు ఆపరేషన్‌చేసి బాలుడికి పునర్జన్మను ప్రసాదించారు. రూ.4.5 లక్షల విలువ చేసే ఆపరేషన్, మందుల ఖర్చులు మొత్తం డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రభుత్వమే భరించింది. ఆరోగ్యశ్రీ పథకం లేకుంటే తమ బిడ్డ ప్రాణాలు నిలిచేవి కావని వారు కన్నీంటి పర్యంతమయ్యారు. సీఎం జగన్‌కు రుణపడి ఉంటామని తెలిపారు.

ఆరోగ్యశ్రీ ద్వారా ఖరీదైన చికిత్స



అత్యంత ఖరీదైన గుండె ఆపరేషన్లను డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగానే చేస్తున్నాం. శుక్రవారం జరిగిన తొలి గుండె మార్పిడి చికిత్స ఓ బాలుడికి పునర్జన్మను ప్రసాదించింది. కేవలం ఆపరేషన్‌కే రూ.10 లక్షలు ఖర్చవుతుంది. విలువ కట్టలేని గుండెను సమయానికి తిరుపతికి చేర్చి ఓ ఉన్నారికి ఊపిరి పోసింది. 80 శాతం ఇక్కడ జరిగే శస్త్రచికిత్సలు అన్నీ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగానే చేస్తున్నాం. తిరుపతిలోని టీటీడీ శ్రీపద్మావతి చిన్నపిల్లల గుండె చికిత్సాలయంలో రాష్ట్రంలోని తెల్లకార్డు లబ్ధిదారుల పిల్లలకు పూర్తి ఉచితంగానే గుండె ఆపరేషన్లు చేస్తున్నాం.

– డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, డైరెక్టర్, శ్రీపద్మావతి చిన్నపిల్లల గుండె చికిత్సాలయం

ఒకప్పుడు జబ్బు చేస్తే ఆ కుటుంబ సభ్యులు కుంగిపోయేవారు. ప్రాణాలు నిలబెట్టుకునేందుకు పడరానిపాట్లు పడేవారు. ప్రభుత్వ దవాఖానాల్లో వైద్యం అందక.. కార్పొరేట్ ఆస్పత్రుల మెట్లెక్కే స్థోమత లేక దేవుడిమీద భారమేసేవారు. విధిలేని పరిస్థితుల్లో ఉన్న ఇల్లువాకిలి తెగనమ్మేవారు. నగనట్రా తాకట్టుపెట్టేవారు. వడ్డీల మీద అప్పులు చేస్తూ ఆర్థిక ఉచ్చులో చిక్కుకుపోయేవారు. వడ్డీలకు వడ్డీలు కట్టలేక ఊపిరి సలపని స్థితిలో ఉరితాడు ఎంచుకునేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. చిన్న జబ్బుచేసినా కార్పొరేట్ వైద్యం అందే స్థాయికి చేరింది. పేదలకు ఎలాంటి దిగులూ లేకుండా శస్త్రచికిత్సల నుంచి మందుల వరకు పూర్తిగా ఉచితంగా అందే పరిస్థితి వచ్చింది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పురుడు పోసిన ఆరోగ్యశ్రీ సరికొత్త పుంతలు తొక్కుతోంది. ఆయన తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదలకు గుండె నిబ్బరం కలిగింది. తమకు ఏ జబ్బు వచ్చినా.. కరోనా లాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కోవచ్చనే నమ్మకం వచ్చింది. పసికందు నుంచి ముదసలి ప్రాణాల వరకు తోడుగా నిలబడే ప్రభుత్వం రావడంపై ఆనందం వెల్లివిరుస్తోంది. ధనవంతులు, భూస్వాములు, ఆర్థికంగా స్థిరపడిన వారికే సాధ్యమయ్యే గుండె మార్పిడి వంటి శస్త్రచికిత్సలు సైతం ఆరోగ్యశ్రీలో చేర్చడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. – సాక్షి ప్రతినిధి, తిరుపతి/సాక్షి నెట్‌వర్క్



చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

ఆరోగ్య హృదయం



- తిరుపతిలో మొదటిసారి గుండె మార్పిడి శస్త్రచికిత్సపై హర్షం
- ఆరోగ్యశ్రీలో పూర్తిగా ఉచిత వైద్యంపై ఆనందం
- పేదల ఆరోగ్యానికి భరోసానిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం
- నాడు తండ్రి, నేడు తనయుడితోనే ప్రాణాలు నిలుస్తున్నాయని సంతోషం
- ఆరోగ్యంతోపాటు, ఆర్థిక భరోసా ఇస్తున్నందుకు సీఎం జగన్‌కు కృతజ్ఞతాభివందనం



❖ ఆరోగ్యశ్రీ కార్డుద్వారా 3,255 రకాల వ్యాధులకు చికిత్స ❖ 2,250 ఆస్పత్రుల ద్వారా ఉచిత వైద్యం
❖ ఆంధ్రప్రదేశ్‌లో 2,048, తెలంగాణలో 131, కర్ణాటకలో 49, తమిళనాడులో 22 ఆస్పత్రుల్లో వైద్యం

టీడీపీ హయాంలో..

ఇంట్లో ఎవరికైనా సుస్తి చేస్తే ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లాల్సిందే. ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యులు, మందులు అందుబాటులో ఉండేవి కావు. మారుమూల పల్లె జనం అయితే పట్టణాలకు పరుగులు పెట్టాల్సి వచ్చేది. పట్టణానికి వెళ్లే లోపు ప్రాణం ఉంటుందన్న నమ్మకం ఉండేది కాదు. ఎలాగోల కార్పొరేట్ ఆస్పత్రికి చేరుకుంటే... పరీక్షలు, మందులు, ఆపరేషన్, బెడ్ చార్జ్.. అంటూ రకరకాల పేర్లతో లక్షల రూపాయలు పిండేసేవారు. ప్రాణాలు కాపాడుకునేందుకు ఆస్తులను సైతం తెగనమ్మాల్సి వచ్చేది. మెడలో తాళిబొట్టు సైతం తాకట్టుపెట్టి విడిపించుకోలేక సగం ధరకే వదులుకున్న వారు ఎందరో.. చేసిన అప్పులు తీరక, వడ్డీలకు వడ్డీలు కట్టలేక చివరకు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి.

వైఎస్సార్‌సీపీ పాలనలో..

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రూపొందించిన ఆరోగ్యశ్రీకి ఆయన తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారు. ఆరోగ్యశ్రీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. జబ్బుచేస్తే ఎలాంటి దిగులు చెందాల్సిన అవసరం లేకుండా పేదలందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారు. కరోనా రక్కసి భయపెట్టినా పేదల వెన్నంటే ఉంటూ ప్రాణాలు నిలబెట్టారు. గతంలో కన్నా ఎక్కువ జబ్బులను ఆరోగ్యశ్రీలో చేర్చి ఆరోగ్య భరోసా కల్పించారు. ఇప్పుడు కొత్తగా గుండె మార్పిడి శస్త్రచికిత్సనూ ఆరోగ్యశ్రీలో చేర్చి పేదల మన్ననలు అందుకుంటున్నారు.

ఆరోగ్యశ్రీ ఆస్పత్రుల వివరాలు

ఆరోగ్యశ్రీ కార్డులు మొత్తం	- 9 లక్షలు (సుమారు)
ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ ఆస్పత్రుల	- 210

ఆరోగ్య ఆసరా, భృతి వివరాలు

సంవత్సరం	లబ్ధిదారుల వివరాలు	ఖర్చు రూ.కోట్లలో
2019–20	10,485	6.31
2020–21	29,182	15.67
2021–22	52,190	24.28
2022–23 జనవరి వరకు	45,249	77.00
మొత్తం	1,37,106	123.26

క్రీడలతో మంచి నడవడిక

- రాష్ట్ర స్థాయి రోల్‌బాల్ పోటీలు ప్రారంభం
- పాల్గొన్న ఎమ్మెల్యే భూమన



పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూమన

తిరుపతి ఎడ్యుకేషన్ : క్రీడల ద్వారా మానసిక, శారీరక ఉల్లాసంతో పాటు మంచి నడవడిక అలవడుతుందని స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. 66వ స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి రోల్ బాల్ చాంపియన్‌షిప్ పోటీలను తిరుపతిలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆవరణలో ఏర్పాటుచేశారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ పోటీలను శనివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ యువత క్రీడలపై ఆసక్తి చూపాలన్నారు. అనంతరం వివిధ జిల్లాల నుంచి హాజరైన అండర్–14, 17, 19 క్రీడాకారుల్లో ఆయా విభాగాల్లో పోటీలు నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ ఆర్.వెంకటేశ్వర్లు, డీఈఓ డాక్టర్ వీ.శేఖర్, రాష్ట్ర రోల్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జీ.ప్రతాప్, కార్యదర్శి ఏ.అనిల్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు ఎస్.బాబు, ఎస్.జయరామయ్య పాల్గొన్నారు.

అర్హులందరికీ ఆరోగ్యశ్రీ కార్డులు

తిరుపతి అర్బన్: అర్హులందరికీ ఆరోగ్యశ్రీ కార్డులు అందిస్తున్నట్లు కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2019లో నవశకం సర్వే నిర్వహించామని, వివాహం అయ్యి కొత్తగా ఇంట్లోకి వచ్చిన వారి పేర్లు, జన్మించిన వారి పేర్లను ఆరోగ్యశ్రీ కార్డులో చేర్చడానికి తమ పరిధిలోని వార్డు, గ్రామ సచివాలయాల్లో సంప్రదిస్తే సరిపోతుందని పేర్కొన్నారు. అంతేగాకుండా ఆరోగ్యశ్రీ కార్డు పోగొట్టుకున్నవారు, కుటుంబ సభ్యుల గ్రూప్ ఫొటోను అప్డేట్ చేయడానికి సచివాలయంలో తగిన రుసుం చెల్లించి చేసుకోవాలని సూచించారు. గతంలో ఆరోగ్యశ్రీ కార్డులేని వారు కొత్తగా కార్డు పొందడానికి మాగాణి భూమి 12 ఎకరాలకు మించకుండా ఉండాలని, మెట్ట భూమి 35 ఎకరాలు మించరాదని, సంవత్సరపు ఆదాయం రూ.5 లక్షల లోపు ఉండాలని, నాలుగు చక్రాల వాహనాలు ఒక్కటికి మించరాదని స్పష్టం చేశారు.

4 నుంచి మెడికల్ అసిస్టెంట్ పరీక్షలు

తిరుపతి కల్చరల్: భారతీయ వాయుసేనలో అగ్నివీర్ నియామకాలకు సంబంధించి గ్రూప్ వై కేటగిరిలో మెడికల్ అసిస్టెంట్ నియామక పరీక్షలు ఫిబ్రవరి 4 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు సెట్విన్ సీఈవో డాక్టర్ వీ.మురళీకృష్ణ తెలిపారు. ఈ పరీక్షలు చెన్నైలోని తాంబరం ఎయిర్‌ఫోర్సు స్టేషన్ నిర్వహించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన గ్రూప్ వై కేటగిరిలో మెడికల్ అసిస్టెంట్ పోస్టులకు ఫిబ్రవరి 4, 5 తేదీల్లో పరీక్షలు జరుగుతాయని, అలాగే 7, 8 తేదీలలో ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, రాత పరీక్ష, అడాప్టబిలిటీ టెస్ట్–1, అడాప్టబిలిటీ టెస్ట్–2, మెడికల్ అపాయింట్‌మెంట్‌ని తాంబరం ఎయిర్ ఫోర్సు స్టేషన్‌లో నిర్వహిస్తారని తెలిపారు.

వకుళమాత ఆలయానికి పటిష్ట భద్రత

- ఆలయాన్ని పరిశీలించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



వకుళమాత ఆలయంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, టీటీడీ పాలక మండలి సభ్యులు పోకల అశోక్‌కుమార్, అధికారులు

తిరుపతి రూరల్: వందల ఏళ్ల చరిత్ర కలిగిన వకుళమాత ఆలయానికి పటిష్ట భద్రతను ఏర్పాటు చేస్తామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఈనెల 18న ఆలయంలో చోరీకి దొంగలు ప్రయత్నించిన నేపథ్యంలో ఆలయంలో భద్రత, రక్షణ లోపాలను ఆయన శనివారం పరిశీలించారు. దొంగలు ఎలా ఆలయంలోకి ప్రవేశించారు.. ఆ సమయంలో అలారం ఎందుకు మోగలేదు.. ఏమైనా వస్తువులు, నగదును దొంగలు ఎత్తుకెళ్లారా అంటూ టీటీడీ విజిలెన్స్ వీజీఓ మనోహర్‌ను ప్రశ్నించారు. అమ్మవారి కృపతో ఎలాంటి నష్టం జరగలేదని ఆయన మంత్రికి తెలిపారు. అనంతరం భద్రతా పరంగా తీసుకోవాల్సిన చర్యలపై టీటీడీ పాలకమండలి సభ్యులు పోకల అశోక్‌కుమార్, టీటీడీ వీజీఓతో చర్చించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఆలయానికి వెనుక వైపు భద్రతా పరంగా కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, వాటిని అధిగమించేందుకు త్వరలోనే సోలార్ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ యోగానందరెడ్డి పాల్గొన్నారు.

పళ్లికొండేశ్వరస్వామి సేవలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి



ఆలయంలో న్యాయమూర్తి రామస్వామి దంపతులు, ఎమ్మెల్యే ఆదిమూలం

పిచ్చాటూరు: నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపళ్లికొండేశ్వరస్వామిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామస్వామి, జడ్జి సతీమణి రాజ్యసభ మాజీ ఎంపీ శశికళ పుష్ప, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శనివారం సాయంత్రం దర్శించుకున్నారు. ఆలయంలోని శ్రీవాల్మీకేశ్వరస్వామి, శ్రీ మరగదాంబిగ అమ్మవారు, దాంపత్య దక్షిణమూర్తి, ప్రదోష నంది, మంగళాదేవి సమేత శ్రీపళ్లికొండేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందించి,ఆలయ మర్యాదలు చేశారు.

పోటీ..పట్టాలి లాఠీ!

- నేడు పోలీసు కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలు
- ఉమ్మడి జిల్లాలో 43 వేల మందికి పైగా దరఖాస్తు
- 90 కేంద్రాల్లో పరీక్షలు..
- 600 మంది సిబ్బంది, భారీ బందోబస్తు
- ప్రిలిమ్స్‌లో అర్హత సాధిస్తేనే.. తదుపరి పరీక్షలకు అనుమతి
- నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులకు నో ఎంట్రీ

ప్రిలిమ్స్ పరీక్షలు ఇలా...

	చిత్తూరు జిల్లా	తిరుపతి జిల్లా
ఖాళీలు	: 870	110
దరఖాస్తులు	: 12,196	31,588
పరీక్ష కేంద్రాలు	: 33	57

పరీక్ష సమయం : ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు

చిత్తూరు అర్బన్: పోలీసు కానిస్టేబుల్ పోస్టుల ప్రిలిమ్స్ పరీక్షలు మరికొన్ని గంటల్లో జరగనున్నాయి. గతేడాది నవంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.తొలుత కానిస్టేబుల్ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆదివారం ఉదయం ప్రిలిమ్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. రాష్ట్ర పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ఈ పరీక్షలను నిర్వహిస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 980 (కానిస్టేబుల్, ఐఆర్ బెటాలియన్) పోస్టులకు 43,784 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అభ్యర్థులు పరీక్షలు రాయడానికి 90 పరీక్ష కేంద్రాలను ఎంపిక చేసిన పోలీసు అధికారులు.. ఇక్కడ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఆల్ ది బెస్ట్



పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ధైర్యంగా రండి. ప్రశాంతంగా పరీక్షలు రాయండి. ఇతర విషయాలపై ఆలోచించకండి. టైమ్ మేనేజ్‌మెంట్ చూసుకోండి. పరీక్షా కేంద్రాల సమీపంలో ఇతరులు ఎవ్వరూ గుమికూడి ఉండొద్దు. 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. హాల్ టిక్కెట్టు, పెన్ను తప్ప మరేమీ సెంటర్‌లోకి తీసుకురావొద్దు. అందరికీ ఆల్‌ది బెస్ట్.

– వై.రిషాంత్‌రెడ్డి, ఎస్పీ, చిత్తూరు

ఉదయం 9 గంటల్లోపు అభ్యర్థులు పరీక్ష కేంద్రాల్లోకి చేరుకోవాల్సి ఉంటుంది. 10 గంటల తర్వాత నిముషం ఆలస్యమైనా అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించరు. హాల్ టిక్కెట్‌తో పాటు బ్లూ, బ్లాక్ పెన్ను, ఏదైనా ఒక ఒరిజినల్ గుర్తింపుకార్డును మాత్రమే అనుమతిస్తారు. ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధం. పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ పాల్పడితే క్రిమినల్ కేసు నమోదుచేయడంతో పాటు భవితంలో ఎప్పుడూ పోలీసు ఉద్యోగానికి దరఖాస్తు చేయకుండా చర్యలు తీసుకుంటారు. పరీక్షల విధులకు దాదాపు 600 మంది అధికారులు, సిబ్బందిని నియమించారు.

అర్హత మార్కులు ఇలా..

కానిస్టేబుల్ పోస్టులకు మొత్తం నాలుగు దశల్లో ఎంపిక ప్రక్రియ జరుగుతుంది. ఆదివారం జరిగే ప్రిలిమ్స్ పరీక్షల్లో 200 మార్కులకు, 200 ప్రశ్నలు ఆబ్జెక్టివ్ రూపంలో ప్రశ్నపత్రం ఉంటుంది. మొత్తం మూడు గంటల సమయం ఉంటుంది. ఇందులో ఓసీలకు 80 మార్కులు, బీసీలకు 70 మార్కులు, ఎస్సీ–ఎస్టీలకు 60 మార్కులు వస్తేనే రెండో దశ పరీక్షకు అర్హత సాధిస్తారు. రెండో దశలో ఫిజికల్ మెజర్‌మెంట్, మూడో దశలో ఫిజికల్ ఎఫిషియన్సీ, నాలుగో దశలో తుది రాత పరీక్షలు నిర్వహిస్తారు.



తరగతి గదిలోకి నాగుపాము

కోట: కోట జెడ్పీ బాలుర హైస్కూల్‌లో శనివారం నాగుపాము కలకలం సృష్టించింది. కిటికీ నుంచి తరగతి గదిలోకి పాము రావడాన్ని చూసిన కొందరు విద్యార్థులు ఉపాధ్యాయులకు తెలియజేశారు. దీంతో జాగ్రత్తలు తీసుకున్న ఉపాధ్యాయులు పాములు పట్టడంలో దిట్ట అయిన మౌలాబాషా సాయం కోరారు. అతను వచ్చి గదిలో ఓ మూల ఉన్న పామును చాకచక్యంగా పట్టుకున్నాడు.. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

మహాశివరాత్రికి అద్భుత పూల అలంకరణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో అద్భుత పూల అలంకరణ చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాల పరిపాలనా భవనంలో శనివారం ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించారు. పాలకమండలి ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సుమారు 30 అంశాలతో కూడిన అజెండాను ధర్మకర్తల మండలి సభ్యులు ఆమోదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుల్ పనులు త్వరలో పూర్తి చేయనున్నారు. ...